క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



పాలకుర్తి టౌన్: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన సయ్యద్ బక్కిన్ అనారోగ్యంతో హైదారబాద్‌లోని నీమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుకున్న మంత్రి సీఎం సహయ నిధి నుంచి రూ.లక్ష ఎల్‌ఓసీని కుంటుబ సభ్యులకు అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, మార్కెట్ చైర్మన్ ముస్కు రాంబాబు, మచర్ల ఎల్లయ్య పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పాలకుర్తి: నాయీబ్రాహ్మణ మండల సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం హనుమకొండలో ఆవిష్కరించారు. నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు జిల్లెల గణేష్, కార్యదర్శులు జంపాల నర్సయ్య, మండల అధ్యక్షుడు గొల్లపెల్లి శేఖర్, గౌరవ అధ్యక్షుడు సోమయ్య, సోమేశ్వర్, కృష్ణమూర్తి, కృష్ణ, రాజశేఖర్, స్వామి, అంజయ్య పాల్గొన్నారు.

అనవసరంగా గొడవ పడొద్దు



బచ్చన్నపేట: గ్రామస్తులు అనవసరంగా గొడవలు పడకూడదని, అలాగే కులం పేరుతో ఎవ్వరినీ దూషించొద్దని జనగామ ఏసీపీ దేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చిన్నరామన్‌చర్లలో ఎస్సీ, ఎస్టీ కేసు విచారణకు ఆయన హాజరయ్యారు. ఇరు వర్గాల వారితో మాట్లాడి నిజానిజాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గ్రామాల్లో చిన్నచిన్న విషయాలకే చాలా మంది తొందరపడుతున్నారన్నారు. ఏ వ్యక్తిని కులం పేరుతో దూషించకూడదన్నారు. సీఐ నాగబాబు, ఎస్సైలు నవీన్‌కుమార్, సృజన్‌కుమార్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి


జఫర్‌గఢ్: వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి వారి హక్కులు కాపాడాలని బీఎంకేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్దన్ అన్నారు. గురువారం మండలంలోని తీగారంలో పడపార సత్తయ్య ఆధ్వర్యంలో బీఎంకేయూ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని మండిపడ్డారు. ఇందులో భాగంగానే ఉపాధి కూలీలలకు డబ్బులు సకాలంలో అందించడంలేదని అర్హులైన వారికి జాబ్ కార్డులు ఇవ్వడం లేదన్నారు. పథకంను ఎత్తి వేయాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. జిల్లా అధ్యక్షుడు గట్టు మల్లు, పెద్ద మైసయ్య, వెంకట్‌రెడ్డి, ఎండీ యాకూబ్ పాషా, అల్వార్, బుచ్చయ్య పాల్గొన్నారు.

తహసీల్ ఎదుట సీపీఐ ధర్నా



జనగామ రూరల్: నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చి ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి అన్నారు. గురువారం జనగామ మండల తహసీల్ ఎదుట సీపీఐ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రవీందర్‌కు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో దశ ఇందిరమ్మ ఇళ్లు అసంపూర్ణంగా ఉన్నాయని వాటిని పూర్తి చేసి పేదలకు ఇవ్వాలని అన్నారు. నాయకులు పాతూరి సుగుణమ్మ, సాయన్న, సోమయ్య, శ్రీశైలం, అరుణ, మల్లేషం, యాకూబ్, నాగరాజు, సుధాకర్ పాల్గొన్నారు.

పనుల పరిశీలన



తరిగొప్పుల: మరియపురంలో నర్సరీ నుంచి నర్మెట మండలం ఆగాపేట వరకు ఉపాధిహామీ పనుల్లో చేపట్టిన మట్టి రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మండల అధ్యక్షుడు బీరెడ్డి జార్జ్‌రెడ్డి గురువారం పరిశీలించారు. అలాగే కల్వర్టు నిర్మాణ పనులను ఆయన పరిశీలించి సూచనలు చేశారు. మాజీ ఎంపీటీసీ జొన్నగోని కిష్టయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



రఘునాథపల్లి: కరపత్రాల ద్వారా ప్రగతిని వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రఘునాథపల్లి: సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, రఘునాథపల్లి సర్పంచ్ పోకల శివకుమార్ అన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని గోవర్ధనగిరి, భాంజీపేటలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే రాజయ్య చేపట్టిన అభివృద్ధి, ప్రగతిని కరపత్రాలు పంపిణీ చేస్తూ వివరించారు. ఎక్కడా లేని విధంగా అమలు చేస్తున్న పథకాలతో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శంకరి అనితశ్రీనివాస్, గొరిగె భాగ్యరవి, ఎంపీటీసీలు కేమిడి రమ్య, శాగ నాగరాజు నాయకులు సదానందం, కొమురయ్య, శ్రీనివాస్, రాజు, ఐలయ్య, మధుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామగ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ పార్టీని మరింతగా బలోపేతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ తోట వెంకన్న అన్నారు. సముద్రాల, రంగరాయగూడెంలో పార్టీ క్లస్టర్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు నెలమంచ శైలజఅజయ్‌రెడ్డి, పడిశాల సుగుణవెంకటేష్, చట్ల సురేష్, వీరగోని రాజు, బొంకూరి మహేష్, దైద లెనిన్ పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి

జనగామ: బీజేపీని బూత్ స్థాయిలో మరింత బలోపేతం చేసే విధంగా శ్రేణులు సైనికుల్లా పని చేయాలని పార్టీ జనగామ నియోజకవర్గ ప్రభారి సుదగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ బల్లా శ్రీనివాస్ అధ్యక్షతన పట్టణ, రూరల్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌లో బండి సంజయ్ అధ్యక్షతన 119 అసెంబ్లీ నియోజకవర్గాల బూత్ స్థాయి సమావేశాలు జరుగనున్నట్లు స్పష్టం చేశారు. మహా సమ్మేళన సమావేశాలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి, మున్సిపాల్ ఫ్లోర్ లీడర్ గాడిపెల్లి ప్రేమలతరెడ్డి, భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పవన్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి మార్క ఉపేందర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎస్.మహిపాల్, నాయకులు సముద్రాల సందీప్, ఈర్ల నవీన్ కుమార్, స్వామి, సంపత్ కుమార్, మహేష్ యాదవ్, హరీష్, వినోద్ కుమార్, మహేందర్ గౌడ్, కార్తీక్ పాల్గొన్నారు.



జనగామ: మాట్లాడుతున్న హరిశంకర్‌గౌడ్

దృఢసంకల్పంతో పనిచేయాలి

నర్మెట: పార్టీ కార్యకర్తలు నాయకులు దృఢసంకల్పంతో పనిచేసి తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేయాలని నియోజక వర్గ ఇన్‌చార్జ్ ప్రభారి సుదగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాలమేరకు నియోజకవర్గాల బూత్ స్థాయి సమావేశాల్లో భాగంగా ఉమ్మడి మండలశాఖల అధ్యక్షుడు ధరావత్ రాజు, ఆవుల శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం నర్మెటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, భువనగిరి పార్లమెంట్ కోకన్వీనర్ కొంతం శ్రీనివాస్, నాయకులు మహేందర్, నర్సింహారెడ్డి, నవీన్ కుమార్, జయంతి విజయ్ కుమార్, సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి..

బచ్చన్నపేట: రాష్ట్రంలో అమలవుతున్న అన్ని పథకాలకు కేంద్ర ప్రభుత్వ నిధులను వాడుకొంటూ కేంద్రం పేరును ఎక్కడా ప్రస్తావించడం లేదని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రభారి హరిశంకర్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ జేపీ నడ్డాతో నిర్వహించే ముఖాముఖిలో అన్ని గ్రామాల ప్రజలు పాల్గొనాలని తెలిపారు. శ్రీనివాస్, సోమిరెడ్డి, గణేష్ పాల్గొన్నారు.

అవినీతి పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అవినీతి, నిరంకుశ పాలన సాగిసున్నారని బీజేపీ నియోజకవర్గ పాలక్ వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. డివిజన్ కేంద్రంలో బీజేపీ నియోజకవర్గ శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌ల సమావేశాన్ని పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే లక్ష్యంగా శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌ల సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాల్లో బూత్ స్థాయి నుంచి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. పార్టీ అశోక్, నియోజకవర్గ కన్వీనర్, రాష్ట్ర నాయకుడు యుగేందర్‌రెడ్డి, సుభాష్, ప్రభాకర్, మండల అధ్యక్షుడు కృష్ణ పాల్గొన్నారు.

ఉత్కంఠగా సాగిన మెగా క్రికెట్ టోర్నీ సెమీస్



సెమీఫైనల్ మ్యాచ్ ప్రారంభంలో బీఆర్ఎస్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నమిలిగొండలో కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లాస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా గురువారం జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లు ఆద్యంతం ఉత్కంఠగా సాగాయి. ఉదయం 10 గంటలకు కోమటిపల్లి మధురాజన్ టీమ్, కంచనపల్లి టీమ్ తలపడగా కంచనపల్లి జట్టు విజయం సాధించింది. అదేవిధంగా మధ్యాహ్నం 12 గంటలకు ధర్మసాగర్ ముజ్జు 11 టీమ్, నర్సంపేట షాడో టీమ్‌లు తలపడగా ధర్మసాగర్ జట్టు విజయం సాధించింది. సెమీఫైనల్ పోటీలను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మారడోజు రాంబాబు, బెలిదె వెంకన్న, మల్కపురం లక్ష్మయ్య, పెండ్లి మల్లారెడ్డి, ధర్మసాగర్ సర్పంచ్ శరత్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాపోటీలలో గెలుపు, ఓటమిలు సహజమని, ఆటగాళ్ల క్రీడాస్ఫూర్తితో వ్యహరించాలన్నారు.

నేడు ఫైనల్ మ్యాచ్

గత కొద్ది రోజులుగా ఉత్కంఠంగా సాగుతున్న ఉమ్మడి జిల్లాస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లు నేడు జరుగున్నట్లు కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు ఎల్మకంటి నాగరాజు తెలిపారు. ఫైనల్ మ్యాచ్ కంచనపల్లి, ధర్మసాగర్ జట్ల మధ్య ఉంటుందని, ఉదయం 9 గంటలకు మ్యాచ్ ఉంటుందని, అనంతరం విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాంనాయక్ తదితరులు హాజరవుతున్నారన్నారు. నమిలిగొండ సర్పంచ్ ఉప్పలస్వామి, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు శంకర్, రాములు, రాజేష్‌నాయక్, గట్టయ్య, దశరథ్‌నాయక్, ప్రభాకర్, సుధాకర్‌బాబు, రమేష్, కిరణ్‌గౌడ్, శివప్రసాద్, హుస్సేన్, హఫీజ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి కలెక్టర్ అభినందనలు



కొడకండ్ల: మండలకేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు పోగు అశోక్‌ను గురువారం వరంగల్ కలెక్టర్ గోపి అభినందించారు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సుకు ఎంపికవడంతో పాటు వరుసగా నాలుగుసార్లు ఎంపికవడం పట్ల అశోక్‌ను కలెక్టర్‌తో పాటు డీఈఓ వాసంతి, డీఎస్‌ఓ శ్రీనివాస్, ఎఎంఓ సారయ్య, డీసీఈబీ డైరెక్టర్ కృష్ణమూర్తి, ఎసీజే నర్సింహ్మారావులు అభినందించి వృత్తి నైపుణ్యాలు పెంచుకోవడంతో పాటు విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు.

గుండ్లగడ్డ శ్మశానవాటిక మూసివేత



జనగామ: జనగామ పట్టణంలోని గుండ్లగడ్డ శ్మశాన వాటిను మూసి వేసినట్లు మున్సిపల్ కమిషనర్ రజిత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ ప్రాంత ప్రజల అభ్యర్థన, కౌన్సిల్ తీర్మానం అనుసరించి శ్మశాన వాటిను మూసి వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

ఎస్‌బీఐ సేవలు పునఃప్రారంభం

రఘునాథపల్లి: గ్రామస్తుల ఉమ్మడిపోరు ఫలితంగా మూడు దశాబ్దాల తర్వాత మండలంలోని ఖిలాషాపూర్‌లో ఎస్‌బీఐ సేవలు పునఃప్రారంభమయ్యాయి. గురువారం బ్యాంకు ఉన్నతాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు కలిసి బ్యాంకును ప్రారంభించారు. 1980లో మండలంలోని ఖిలాషాపూర్‌లో ఎస్‌బీఐ శాఖను ఏర్పాటు చేశారు. పదేళ్ల పాటు బ్యాంకు సేవలు కొనసాగాయి. 1990 సంవత్సరంలో మావోయిస్టులు పేల్చివేయడంతో సురక్షితంగా ఉండాలనే ఉద్దేశ్యంతో రఘునాథపల్లిలో ఎస్‌బీఐ ఖిలాషాపూర్ శాఖ ఏర్పాటు చేశారు. దీంతో బ్యాంకులో ఖాతాలున్న ఖిలాషాపూర్ గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు రఘునాథపల్లికి వెళ్లాల్సి వస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు చెందారు. ఖిలాషాపూర్‌లో బ్యాంకు తిరిగి పునఃరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు జేఏసీగా ఏర్పడి పోరాటం చేశారు. గ్రామానికి చెందిన సీనియర్ సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్ ఫౌండర్ కేశిపెద్ది నరసింహరాజు, పలువురు కొన్నాళ్లుగా స్వగ్రామంలో బ్యాంకు ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకొని సఫలీకృతులయ్యారు. ఈ నేపథ్యంలోనే తిరిగి బ్యాంకును ఖిలాషాపూర్‌లో ఏర్పాటు చేశారు. 32 యేళ్ల తర్వాత తిరిగి ఎస్‌బీఐ బ్యాంకు సేవలు ప్రారంభం కావడం పట్ల సర్పంచ్ ముప్పిడి శ్రీదర్, ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణ, జేసీ కన్వీనర్ శాగ కైలాసం, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



బ్యాంకు ప్రారంభోత్సవంలో అధికారులు, గ్రామపెద్దలు

అక్రమ డిప్యుటేషన్లు రద్దు చేయండి

పాలకుర్తి టౌన్: మండలంలో నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి నిరంతరంగా ఇస్తున్న అక్రమ డిప్యుటేషన్లను వెంటనే రద్దు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీలో టీపీటీఎఫ్- 2023 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆయన అవిష్కరించి ఆయన మాట్లాడారు. ఎన్.యాకయ్య, పి.వెంకటనర్సయ్య, ఎస్.శేషగిరిరావు, షాహేసుల్తాన, ఇందిర పాల్గొన్నారు.



పాలకుర్తి టౌన్: టీపీటీఎఫ్ క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

జనగామ రూరల్: టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఎ.రాజారెడ్డి అధ్వర్యంలో విద్యాధికారి భగవాన్ చేతుల మీదుగా క్యాలెండర్, డైరీని గురువారం ఆవిష్కరించారు. నోడల్ అధికారి సత్యనారాయణ, నాయకులు శ్రీనివాస్, బి.లక్ష్మయ్య, అంకుషా వలి, రాజయ్య, రవికుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని నిరసన

రఘునాథపల్లి: కంచనపల్లిలో అర్హులకే డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం గ్రామంలో స్థానికులు నిరసన తెలిపారు. ఈ గ్రామంలో 32 డబుల్‌బెడ్రూం ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా అందులో కొన్ని నిర్మాణాలు పూర్తి కాగా మరి కొన్ని వివిధ దశల్లో ఉన్నాయి. డబుల్‌బెడ్రూ ఇళ్లు పేదలకు కేటాయించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో రెవిన్యూ అధికారులు కసరత్తు చేస్తున్నారు. 32 డబుల్‌బెడ్రూం ఇళ్లకు ఇటీవల రెవన్యూ అధికారులు గ్రామస్తుల నుంచి 252 దరఖాస్తులు స్వీకరించారు. కాగా, అనర్హులకు డబుల్‌బెడ్రూం ఇళ్లు కట్టబెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆందోళనలో కృష్ణ, వరుణ్, మహేందర్, వెంకటేష్, యోనా, బాలరాజు, నర్సింగరావు, సందీప్ తదితరులు ఉన్నారు.



ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

గ్రామీణ క్రీడలకు పూర్వవైభవం తేవాలి



క్రీడల నిర్వహణ కమిటీ బాధ్యులు

దేవరుప్పుల: యువత సమాజ హితం కోరే దిశలో గ్రామీణ క్రీడలకు పూర్వవైభవం తేవాలని సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని నీర్మాలలో ఈ నెల12, 13 తేదీల్లో కోటగడ్డ గ్రౌండ్‌లో ఎర్రబెల్లి దయన్న సైన్యం ఆధ్వర్యంలో నిర్వహించే మండల స్థాయి సంక్రాంతి వాలీబాల్ క్రీడోత్సవాల నిర్వహణ కమిటీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా యువత ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ కనబర్చాలన్నారు. పోటీల్లో పాల్గొనే జట్లు 91338 18336, 85018 64848 సెల్ నంబర్లను సంప్రదించాలన్నారు. ప్రథమ బహుమతి రూ.20 వేలు, ద్వితీయకు రూ.12 వేలు, బెస్ట్ ఆఫ్‌ది టీమ్‌కు రూ.6 వేలతోపాటు విన్నింగ్‌కప్, షీల్డులు అందజేస్తారన్నారు. ఎంపీటీసీ మేడ కళ్యాణి వెంకటేష్, అన్వర్, పీఏసీఎస్, మార్కెట్ డైరెక్టర్‌లు కొత్త జలంధర్ రెడ్డి, కూతాటి నర్సింహులు, బీఆర్ఎస్ మండల నాయకులు సంజీవరెడ్డి, దయాకర్ రెడ్డి, మల్లారెడ్డి, రవి, ఐలయ్య, సతీష్, దయన్న యువసైన్యం సభ్యులు శ్రీకాంత్, బద్రి,రాము, శ్యామ్ సన్, వెంకటేష్, కుమార్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా మైదానాలను వినియోగించుకోవాలి

బచ్చన్నపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలను అందరూ వినియోగించుకోవాలని బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో ఆయన ఆటలు ఆడారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ క్రీడలతో శరీరదారుఢ్యంతో పాటు, రాజకీయ లక్షణాలు అలవడుతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో సర్పంచ్ మల్లారెడ్డి

నేటినుంచి బడి బయట పిల్లల గుర్తింపు

జఫర్‌గఢ్: ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి బడి బయట పిల్లల గుర్తింపు కార్యక్రమం చేపట్టనున్నట్లు మండల నోడల్ అధికారి పర్వేజ్ తెలిపారు. ఈ మేరకు గురువారం మండంలోని సీఆర్పీలు, ఐఈఆర్పీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించడానికి డోర్ టూ డోర్ సర్వే నిర్వహించాలన్నారు.

సన్మానం



స్టేషన్‌ఘన్‌పూర్: న్యూరో సర్జన్‌గా సీటు సాధించిన డివిజన్ కేంద్రానికి చెందిన డాక్టర్ కొలిపాక శివకుమార్‌ను ఘన్‌పూర్ నాయీబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కొలిపాక వేణు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కొలిపాక సతీష్ మాట్లాడారు. సంఘం గ్రామ అధ్యక్షుడు కొలిపాక సతీష్, నరేష్, వెంకటేష్, శంకర్, క్రాంతికుమార్, రంజిత్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం



చిల్పూరు: ఈనెల 11 నుంచి మండలంలోని మల్కాపూర్‌లో నిర్వహించనున్న క్రికెట్ టోర్నీకి సర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషారెడ్డి, మనోజ్‌రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. గురువారం సోషల్ మీడియా కన్వీనర్ రంగు రమేష్ ఆధ్వర్యంలో శ్రీపతిపల్లిలో వారిని కలువగా ఆర్థిక సాయం చేశారు.

సంక్షిప్త సమాచారం

టోర్నీని బాధ్యతగా చేపడతానని బీఆర్ఎస్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మనోజ్‌రెడ్డి తెలిపారు. అజిత్, శ్రీకాంత్, వినయ్, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

చిల్పూరు: రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు ఇల్లందుల స్వామి తల్లి అయిలమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాజయ్య, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తదితరులు పరామర్శించారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, చిల్పూరు ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు, ఇల్లందుల సుదర్శన్, కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, జనగాం యాదగిరి, సింగపురం జగన్, ఇల్లందుల హరిబాబు, గడ్డమీది సురేష్ ఉన్నారు.

జీడికల్ దేవస్థాన డైరెక్టర్‌కు..

లింగాలఘణపురం: మండల కేంద్రానికి చెందిన జీడికల్ దేవస్థాన డైరెక్టర్ కాంరపురి శ్రీనివాస్‌కు ఇటీవల కంటి ఆపరేషన్ కావడంతో పాటు అనారోగ్యానికి గురయ్యారు. కాగా, గురువారం శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే రాజయ్య పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కళ్లెంలో సిరిగిరి జాలయ్య తండ్రి నర్సయ్య, మాణిక్యాపురంలో రాగం కిష్టయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ జయశ్రీ, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసు, కార్యదర్శి మల్లేశం, మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, రాజు, భాగ్యలక్ష్మి ఉన్నారు.

బ్యాగ్‌ల అందజేత



బచ్చన్నపేట: కేసిరెడ్డిపల్లిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు మల్లవరం వెంకటేశ్వర్లు రెడ్డి స్కూల్ బ్యాగులను అందించారు. గురువారం పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు అందించిన అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమ వంతు సాయం అందిస్తున్నామని తెలిపారు. క్లబ్ సభ్యులు ఇర్రి రమణారెడ్డి, చల్ల శ్రీనివాస్‌రెడ్డి, దూడల కనుకయ్య, కర్నాల వేణుగోపాల్, మల్లయ్య, హెచ్ఎంలు కేశవరావు, యాదగిరి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదానం

జనగామ రూరల్: పట్టణానికి చెందిన శ్రీరాం సుశీల ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం కుమారుడు శ్రీరాం శ్రీనివాస్ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంతలోని నిరుపేదలకు అన్నదా చేశారు. మంతెన మణి, బీం రాజ్, నరసింహులు, చందు, సాయి, వెంకట్, సుధాకర్, ప్రకాష్ పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీల కమిటీ ఎన్నిక



రఘునాథపల్లి: ఆర్ఎంపీ, పీఎంపీ నూతన కమిటీ సభ్యులు



బచ్చన్నపేటలో ఆర్ఎంపీ..

రఘునాథపల్లి: మండల కేంద్రానికి చెందిన మంచోజు లక్ష్మీనారాయణ ఆర్ఎంపీ, పీఎంపీ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పసునూరి సత్యనారాయణ సమక్షంలో ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు సమావేశమై నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పెంట సుమన్, కోశాధికారి రంగు నర్సింహులు, ప్రచార కార్యదర్శి ఎండి ఖాజాపాషా, గౌరవ అధ్యక్షుడిగా మడిపోజు యాదగిరి, కార్యవర్గ సభ్యులుగా భూషెట్టి కుమార్, మైలారపు ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, సురేందర్‌రెడ్డి, శ్రీదర్, శ్రీకాంత్ ఎన్నికయ్యారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: ఆర్ఎంపీ వైద్యుల మండల నూతన కమిటీని గురువారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బైరగోని కనుకయ్యగౌడ్, కార్యదర్శిగా చిక్కుడు మల్లేశం, ఉపాధ్యక్షుడిగా నారా ప్రసాద్, కోశాధికారిగా ఏల కృష్ణమూర్తి, కార్యవర్గ సభ్యులుగా రాజేందర్, రామనాథం, అభినయ్, ఉమామహేశ్వర్‌లను వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లి ఉమాకాంతం, గౌరవ అధ్యక్షులు కేతోజు భాస్కర్, జిల్లా కార్యదర్శి మంతెన రమేష్‌ల సమక్షంలో వీరిని ఎన్నుకున్నారు.